


www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

ఆదివారం | 14 | సెప్టెంబర్ | 2025 | పేజీలు: 08




## సమాజాన్ని నిర్మించే శక్తి
# ఉపాధ్యాయులదే

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాలల గురుపూజోత్సవ వేడుకలు

200 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సత్కారం

ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి

25 ఏళ్లుగా గురుపూజోత్సవ వేడుకలు నిర్వహించడం అభినందనీయం

ఎంపీ రఘునందన్ రావు

2



## ఆర్థిక ప్రగతితోనే మహిళ
# ముందడుగు

మహిళలు ఎదిగితేనే సమాజాభివృద్ధి

వ్యాపారంలోకి మహిళలు

ఆర్థిక ప్రగతి సాధనకు కృషి

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్గొండ, అక్షిత ప్రతినిధి :** పురుషులతో పాటు, మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎస్ఎల్బీసీ కాలనీ సమీపంలో ఇందిరా మహిళ శక్తి కార్యక్రమంలో భాగంగా జిల్లా మహిళా సమాఖ్య, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో సుమారు 5 కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయనున్న మహిళా శక్తి పెట్రోల్ పంపు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో ముందుకొస్తున్నారని, తాను 2004 సంవత్సరంలో శాసన సభ్యులుగా ఉన్న సమయంలో ఒక్కో గ్రామంలో స్వయం సహాయక మహిళా సంఘాలకు 15 కోట్ల వరకు రుణాలు ఇప్పించడం జరిగిందని మంత్రి గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వం మహిళలకు అత్యంత ..మిగతా 2లో

## నెక్కొండ బస్టాండ్
# అభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**నర్సంపేట, అక్షిత ప్రతినిధి :** నర్సంపేట నియోజకవర్గంలో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించే దిశగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చురుగ్గా పనిచేస్తున్నారు. ఇందులో భాగంగా, నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని నెక్కొండ బస్టాండ్ అభివృద్ధి కోసం ఆయన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు వినతిపత్రాన్ని సమర్పించారు. ప్రస్తుత బస్టాండ్ ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తోందని ఎమ్మెల్యే మాధవరెడ్డి మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. "బస్టాండ్ ఆవరణలో సరైన రోడ్లు లేక వర్షాకాలంలో బురద మయంగా మారుతోంది. బస్టాండ్ ..మిగతా 2లో

## లగ్జరీ సంపదకు ప్రతీక
# గోయాజ్ సిల్వర్ జ్యువెలరీ



ఖమ్మంలో మెరిసిన సినీనటి భాగ్యశ్రీ బోర్స్

ఖమ్మంలో స్టోర్‌ను ప్రారంభించిన సినీ నటి భాగ్యశ్రీ బోర్స్

**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మంలో సినీనటి భాగ్యశ్రీ బోర్స్ మెరిసింది. భారత దేశంలో అతిపెద్ద లగ్జరీ సిల్వర్ జ్యువెలరీ స్టోర్ ..మిగతా 2లో





## కీచక ఉపాధ్యాయుడు
# వృత్తికి కళంకం

మూడు నెలలుగా టెన్త్ విద్యార్థినిపై లైంగిక వేధింపులు

పోలీసులకు ఫిర్యాదు చేసిన తల్లిదండ్రులు

**ఉమ్మడి నల్గొండ, అక్షిత బ్యూరో :** విద్యాబుద్ధులు నేర్పి తమ భవిష్యత్తుకు బాటలు వేయాల్సిన ఉపాధ్యాయుడే కాలయముడయ్యాడు. విద్యార్థి పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ ఉపాధ్యాయ వృత్తికి కళంకం తెచ్చాడు. గత మూడు నెలలుగా ఓ విద్యార్థినిపై లైంగిక వేధింపులు చేస్తుండడంతో తల్లిదండ్రులు ..మిగతా 2లో

# ఆపదల్లో... ఆపన్న హస్తం

## సీఎం సహాయ నిధి పేదలకు వరం

### ఎమ్మెల్యే వేముల వీరేశం



**నార్కట్ పల్లి, అక్షిత న్యూస్:** ఆపదలో ఉన్న ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి వరమని అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శనివారం నాడు క్యాంప్ కార్యాలయంలో మండల సంబంధించిన లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యులు దూదిమెట్ల సత్తయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య, బింగి కొండయ్య, తిరుగుడు రవి, జిల్లా పృథ్వీరాజ్, జొన్నలగడ్డ రాజశేఖర్ రెడ్డి, జేరిపోతుల భరత్ గౌడ్ , మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

# నెక్కొండ బస్టాండ్ అభివృద్ధికి కృషి

మొదటి పేజీ తరువాయి...

ఆవరణ మొత్తం సిసి రోడ్లు వేయించాలని, ప్రయాణికులకు సరిపడా షెల్టర్లు, తాగునీటి వసతి, కూర్చునేందుకు సీట్లు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు," అని ఆయన వివరించారు. దీనిపై మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించారని, త్వరలోనే నెక్కొండ బస్టాండ్ అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ బస్టాండ్ అభివృద్ధి ద్వారా స్థానిక ప్రజలకు, చుట్టుపక్కల గ్రామాల వారికి రవాణా సౌకర్యాలు మెరుగు పడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో పాటు టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, పర్వతగిరి మాజీ జడ్పీటీసీ బానోత్ సింగులాల్, నెక్కొండ మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి సహా పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# లగ్జరీ సంపదకు ప్రతీక గోయాజ్ సిల్వర్ జ్యువెలరీ

మొదటి పేజీ తరువాయి...

గోయాజ్ ఇప్పుడు తెలంగాణ ఖమ్మంలో దాని 14వ స్టోర్‌ను ప్రారంభిస్తోంది. అభినేత్రి మిస్ భాగ్యశ్రీ బోర్స్ చేతుల ద్వారా ప్రారంభించబడింది. గోయాజ్ సిల్వర్ జ్యువెలరీ విభాగాన్ని కొత్త రీతిలో నిర్వచిస్తూ దక్షిణ భారతదేశంలో వేగంగా విస్తరిస్తోంది. ఖమ్మం స్టోర్‌ను 13 సెప్టెంబర్ ఉదయం 10:41 కి ప్రముఖ నటీమణి మిస్ భాగ్యశ్రీ బోర్స్ ప్రారంభించారు. ఈ స్టోర్ లగ్జరీ సంపదకు ప్రతీకగా ఉంది.ఇక్కడ సిల్వర్ జ్యువెలరీ షాపింగ్ అనుభవం విభిన్నమైనదిగా ఉంటుంది. మొత్తం 1800 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేయబడిన ఈ స్టోర్ మనసులో నిలిచిపోయే అందమైన అనుభవాన్ని అందిస్తుంది. లగ్జరీ సిల్వర్ జ్యువెలరీ షాపింగ్ గమ్యం గోయాజ్ సెప్టెంబర్ 13 నుండి అక్టోబర్ 5 వరకు అద్భుతమైన ప్రారంభ ఆఫర్లతో మీకు ఆశ్చర్యాన్ని అందిస్తుంది. రూ 1,00,000 విలువైన సిల్వర్ జ్యువెలరీ కొనుగోలు చేస్తే రూ.50,000 విలువైన (ఎంపిక చేయబడిన డిజైన్లు) సిల్వర్ జ్యువెలరీ ఉచితంగా అందుతుంది. రూ.50,000 విలువైన సిల్వర్ జ్యువెలరీ కొనుగోలు చేస్తే రూ.25,000 విలువైన (ఎంపిక చేయబడిన డిజైన్లు) సిల్వర్ జ్యువెలరీ ఉచితంగా అందుతుంది.25,000 విలువైన సిల్వర్ జ్యువెలరీ కొనుగోలు చేస్తే 12,500 విలువైన సిల్వర్ జ్యువెలరీ ఉచితంగా అందుతుంది.గోయాజ్ త్వరలో కొత్త మార్కెట్లలో కూడా ప్రవేశించబోతుంది. గోయాజ్ ను అనుభవించ డానికి సిద్ధంగా ఉండండి.భారతదేశంలోని అతిపెద్ద సిల్వర్ జ్యువెలరీ బ్రాండ్‌ను అనుభవించండి.

# కీచక ఉపాధ్యాయుడు వృత్తికి కళంకం

మొదటి పేజీ తరువాయి...

పోలీసులకు ఫిర్యాదు చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన నల్లగొండ జిల్లా నకిరేకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చోటు చేసుకుంది. అదే పాఠశాలలో ఇంగ్లీష్ విద్యను బోధిస్తున్న మామిడి శ్రీనివాస్ అనే ఉపాధ్యాయుడు పదవ తరగతి విద్యార్థినిపై గత మూడు నెలలుగా అసభ్యంగా ప్రవర్తిస్తున్నారు. దీంతో ఆ విద్యార్థిని మానసిక ఇబ్బందులు ఎవరికి చెప్పుకోలేక మూడు నెలలుగా నరకయాతన అనుభవించింది. తన తండ్రి ఏంటని ప్రశ్నించడంతో శుక్రవారం రాత్రి అసలు విషయాన్ని వివరించింది. వెంటనే ఆగ్రహించిన తండ్రి ఇవాళ ఉదయం శ్రీనివాస్ ను పిలిపించి దేహశుద్ధి చేయడంతో పాటు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ప్రభుత్వ ఉద్యోగంతో పాటు ప్రైవేటు కళాశాలను నడుపుతున్న ఈ కీచక ఉపాధ్యాయుడు అక్కడ సైతం అనేకమంది విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లు తెలుస్తోంది. ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు సైతం అందుకున్నారు.

# ఆర్థిక ప్రగతితోనే మహిళ ముందడుగు

మొదటి పేజీ తరువాయి...



ప్రాధాన్యత ఇస్తున్నదని, అన్ని పథకాల లబ్ధిని మహిళలకి ఇస్తున్నదని, ముఖ్యంగా ఉచిత విద్యుత్తు, ఉచిత బస్సు, ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం వంటివి ఉదాహరణగా చెప్పారు. మహిళా సంఘాల సభ్యులు కలిసికట్టుగా పని చేసుకోవాలని కోరారు. ఎస్ఎల్బీసీ వద్ద ఏర్పాటు చేస్తున్న పెట్రోల్ బంక్ భవిష్యత్తులో బాగా నడుస్తుందని, మెడికల్ కళాశాల పక్కనే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల, నర్సింగ్ కళాశాల, ఇటు హైదరాబాద్ రహదారికి, నాగార్జునసాగర్ రహదారికి చేరువలో ఉండటం, పెట్రోల్ పంపుతో పాటు, ఏవి చార్జింగ్ మిషన్, కేఫ్ టేరియా,సూపర్ మార్కెట్ వంటివి ఇక్కడ బాగా నడుస్తాయని అన్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిని ప్రైవేట్ ఆస్పత్రికి మంచి వైద్య సేవలు అందిస్తున్నదని, ఇటీవలే ఏఐజి ఆసుపత్రి ప్రభుత్వ వైద్య కళాశాలతో పాటు, జిజిహెచ్ ను దత్తత తీసుకున్నదని, కనగల్ లో పిహెచ్ డిలో గ్లూకోమా సెంటర్ ఏర్పాటు చేశామని, మహిళల ద్వారా కట్టంగూరు మండలం అయిటిపాములలో సోలార్ విద్యుత్ యూనిట్లు ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. మహిళలు బాగా పనిచేస్తే ఆర్థికంగా పురుషులతో పాటు, సమానంగా ఉన్నప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. సెర్ప్ సిఈఓ దివ్యా దేవరాజన్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మహిళా స్వయం సహాయ సంఘాలకు 20 వేల కోట్ల రూపాయల రుణాలు ఇస్తున్నామని, చిన్న సంఘాల ద్వారానే మహిళల్లో ధైర్యం వస్తుందని, ఆర్థికంగా నిలదొక్కుకున్నప్పుడే మహిళ ముందడుగు వేస్తుందని, దీనిని దృష్టిలో ఉంచుకుని స్వయం సహాయక మహిళా సంఘాలలోని సభ్యులకు ప్రతి ఇంటికి రుణం వెళ్లే విధంగా చూడాలని అన్నారు. పాఠశాల విద్యార్థుల యూనిఫామ్ కుట్టే బాధ్యతలను మహిళలకు అప్పగించగా, రాష్ట్రవ్యాప్తంగా 30 కోట్ల ఆదాయం వస్తే నల్గొండ జిల్లాలో కోటీ 40 లక్షల రూపాయల ఆదాయం వచ్చిందన్నారు. ధాన్యం కొనుగోలులో సైతం 80 కోట్ల రూపాయల ఆదాయాన్ని స్వయం సహాయక మహిళా సంఘాలు రాష్ట్రంలో ఆదాయం అర్జించారని, ప్రభుత్వము మహిళల కోసం ప్రవేశపెడుతున్న పథకాలన్నీ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దీంతో పాటు ఆరోగ్యం, పిల్లల చదువు, పౌష్టికాహారం అందించాలని, గ్రామాలలో గృహహింసకు వ్యతిరేకంగా మహిళలకు తోడుగా నిలవాలని, ఆరోగ్యం, సామాజిక భద్రత చూసుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి మాట్లాడుతూ ఇప్పుడిప్పుడే మహిళలు వాణిజ్య, వ్యవసాయ రంగాలలో ముందుకు వెళ్తున్నారని అన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు ఇచ్చిన పెట్రోల్ పంపును సక్రమంగా నిర్వహించుకోవాలని, నల్గొండ జిల్లాలో ఏర్పాటు చేసిన పెట్రోల్ పంపు మూడవదని, మరో మూడు పెట్రోల్ పంపులు జిల్లాకు మంజూరు అయ్యాయని తెలిపారు.

ఐఓసిఎల్ జనరల్ మేనేజర్ సుదీప్ రాయ్, డిఆర్డిఏ పిడి శేఖర్ రెడ్డి మాట్లాడారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ అదనపుకలెక్టర్. జె. శ్రీనివాస్, ఇన్చార్జి డిఆర్ఓ అశోక్ రెడ్డి , మార్కెట్ కమిటీ చైర్మన్ జూపూడి రమేష్ ,డిసిసిబి డైరెక్టర్ సంపత్ రెడ్డి ,ఇతర అధికారులు,ప్రజాప్రతినిధులు, ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి ఫిష్ ఔట్లెట్ ను ప్రారంభించారు.



# సమాజాన్ని నిర్మించే శక్తి ఉపాధ్యాయులదే

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

## ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి



**పటాన్‌చెరు, అక్షిత ప్రతినిధి :** సమాజాన్ని గొప్పగా నిర్మించే శక్తి ఉపాధ్యాయులకు ఉందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఒక దేశ భవిష్యత్తు నిర్మాణం తరగతి గదిలోనే జరుగుతుందని.. అలాంటి గురువులను గత 24 సంవత్సరాలుగా గురుపూజోత్సవ వేడుకల ద్వారా గౌరవించడం అభినందనీయమని మెదక్ ఎంపీ రఘునందన్ రావు, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని అభినందించారు. శనివారం స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో పటాన్‌చెరు నియోజకవర్గస్థాయి ప్రైవేటు పాఠశాలల గురుపూజోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మెదక్ ఎంపీ రఘునందన్ రావు, పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని ప్రైవేటు పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ..నవ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులని కొనియాడారు.విద్యార్థులకు చదువుతో పాటు నైతిక విలువలు, కుటుంబ బంధాలు,సమాజంలో వస్తున్న మార్పులను తెలియజేస్తూ వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన గురుతర బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉందన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో అధిక శాతం పేద, మధ్యతరగతి కుటుంబాలు తమ పిల్లలని ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేటు పాఠశాలలకు పంపుతున్నారని తెలిపారు. కార్పొరేట్ పాఠశాలల ద్వారా పోటీ ఏర్పడుతున్నప్పటికీ ప్రైవేటు పాఠశాలలు మెరుగైన ఫలితాలు సాధిస్తున్నాయని అభినందించారు.ప్రతి రంగంలో పటాన్‌చెరు నియోజకవర్గానికి వన్నె తెచ్చేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ప్రైవేటు తేడా లేకుండా గత 24 సంవత్సరాలుగా గురుపూజోత్సవ వేడుకలు నిర్వహిస్తూ ఉపాధ్యాయులను సన్మానించడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.

ముఖ్యఅతిథిగా హాజరైన మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి నుండి ప్రారంభమైన తన జీవితం నేడు పార్లమెంటు సభ్యుడు వరకు ఎదగడం వెనక ప్రధాన కారణం..తనకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులదే అని ప్రశంసించారు. ప్రస్తుత సమాజంలో మొబైల్ వాడకం అత్యంత ప్రమాదకరంగా మారిందని తెలిపారు. టెక్నాలజీని మనిషి ఎదుగుదలకు ఉపయోగించుకుంటే అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చని..అదే టెక్నాలజీని దుర్వినియోగం చేస్తే సమాజానికి ముప్పు వాటిల్లుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.పదవ తరగతి పిల్లవాడు సైతం తనకు దొరకని వస్తువు కోసం తోటి విద్యార్థిని హత్య చేసే దారుణమైన పరిస్థితులు ఏర్పడడం ఆ విద్యార్థి మానసిక పరిస్థితికి అర్థం పడుతోందని అన్నారు.ప్రతి ఉపాధ్యాయుడు తన తరగతి గదిలోని ప్రతి విద్యార్థి చదువుతోపాటు మానసిక ప్రవర్తనపై ఎప్పటికప్పుడు గమనించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రైవేట్ పాఠశాలల సంక్షేమ సంఘం ప్రతినిధులు, ఉపాధ్యాయులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



# సేవా పక్షం ఉత్సవాలు
# చురుకుగా చేపట్టాలి

**ప్రతి కార్యకర్త భాగస్వాములు కావాలి**

**భాజపా జిల్లా కార్యదర్శి**

**ఆకవరం వైజయంతి**




**వలిగొండ/ అక్షిత న్యూస్:** భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ కార్యాలయంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బోల్ల సుదర్శన్ సారథ్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం, ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా నిర్వహించ తలపెట్టిన "సేవా పక్షం" కార్యక్రమాన్ని వలిగొండ మండల కన్వీనర్ కందుల తానేష ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో సేవా పక్షం కార్యక్రమాల వలిగొండ మండలానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కార్యదర్శి ఆకవరం వైజయంతి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. వారు మాట్లాడుతూ ఈ పక్ష ఉత్సవాల్లో భాగంగా అన్ని బూతుల్లో, అన్ని గ్రామాల్లో తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణలు, ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా అన్ని గ్రామాల్లో స్వచ్ఛభారత్, ఇతర సేవా కార్యక్రమాలు,రక్తదాన శిబిరాలలాంటి అనేక కార్యక్రమాలు వలిగొండ మండలంలో పెద్ద ఎత్తున నిర్వహించాలని వారు కార్యకర్తలకు తెలియజేశారు. ప్రతి ఒక్క కార్యకర్త, నాయకులు పార్టీ ఇచ్చిన టువంటి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని వారు మాట్లాడారు. ఈ సమావేశంలో వేముల కొండ గ్రామానికి చెందిన పలువురు కార్యకర్తలు భారతీయ జనతా పార్టీలో బోల్ల సుదర్శన్ ఆధ్వర్యంలో పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవా పక్షం మండల కో కన్వీనర్లు మందుల లక్ష్మి, పల్లెర్ల నరసింహ, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు సిఎన్ రెడ్డి, జిల్లా నాయకులు రాచకొండ కృష్ణ, బచ్చు శ్రీనివాస్, ఎలిమినేటి వెంకటేశం, ఆనంద్, పుల్లయ్య, రామ నర్సు, మంద నరసింహ వలిగొండ మండల ప్రధాన కార్యదర్శి లోడె లింగస్వామి గౌడ్, మండల ఉపాధ్యక్షులు గంగాధరి దయాకర్, మందుల నాగరాజు, మండల కార్యదర్శి ఎదురుగట్ల వెంకటేశం, వివిధ మోర్చాల అధ్యక్షులు రంజిత్ రెడ్డి, రామచంద్రు, వివిధ గ్రామాల పార్టీ నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సింగరేణి బాంబు బ్లాస్టింగ్ తో నష్టపోయిన ఇళ్ళకు మరమ్మత్తులు చేయించాలి



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో సింగరేణి ఉపరితల బొగ్గు గనులకు అతి దగ్గరలో ఉన్న ద్వారకాపురి కాలనీలో సింగరేణి బాంబ్ బ్లాస్టింగ్ తో నష్టపోయిన ఇళ్లకు మరమ్మత్తులు చేయించాలి అని సిపిఐ నేతలు డిమాండ్ చేశారు.సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో ద్వారకాపురి కాలనీలో సింగరేణి బాంబ్ బ్లాస్టింగ్ వల్ల నష్టపోయిన ఇళ్లకు మరమ్మత్తులు చేయించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ డిమాండ్ చేశారు.కాలనీ వాసులతో కలిసి జేవిఆర్ ఓ.సి(జలగం వెంగళరావు ఓపెన్ కాస్ట్ )పి.ఓ ప్రహ్లాద్ కు శనివారం బాంబ్ బ్లాస్టింగ్ బాధితులతో కలిసి వినతిపత్రం ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా దండు ఆదినారాయణ మాట్లాడుతూ సింగరేణి బాంబ్ బ్లాస్టింగ్ కారణంగా సత్తుపల్లి ప్రాంతంలో ఎక్కడ చూసినా ఇళ్ళకు పగుళ్ళు వచ్చి ,రేకులు పగిలిపోయి ఉండటానికి కూడా ఇబ్బంది అవుతున్న పరిస్థితుల్లో సింగరేణి యాజమాన్యం జోక్యం చేసుకొని వెంటనే అటువంటి ఇళ్లకు మరమ్మత్తులు చేయాలని,ద్వారకాపురి కాలనీలో అనేకమంది ఇళ్ళు ఎప్పుడు పడి పోతాయో అని బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్ళదీస్తున్నారు అని సింగరేణి పి.ఓకు వివరించడం జరిగింది. బాధితుల ఫిర్యాదు కు స్పందించిన సింగరేణి అధికారి పి.ఓ ప్రహ్లాద్ మాట్లాడుతూ దెబ్బతిన్న ఇళ్ళను పరిశీలన చేసామని,అనంతరం జిఎంతో మాట్లాడి మరమ్మతులు చేపడతామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ద్వారకాపురి కాలనీ శాఖ కార్యదర్శి ఎర్రజల రాజశేఖర్, టౌను సహాయ కార్యదర్శి పాలకుర్తి వీరయ్య, మాతిపోగు సీమోను, రమేష్, మంద నాగరాజ్, తాళ్లూరు రమేష్, మాణిక్యం ,తులసి ,సూరయ్య, సత్యవతి ,అరుణ, రమాదేవి, వెంకటేశ్వరరావు ,రాంబాబు, రాజు, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా రైతుల అవసరాల మేరకు యూరియా సరఫం

**:డి.ఎ.ఓ డి పుల్లయ్య**





**సత్తుపల్లి అక్షిత న్యూస్:** ఖమ్మం జిల్లా వ్యాప్తంగా రైతుల అవసరాల మేరకు ఆయా సహకార సంఘాల ద్వారా ఎరువుల పంపిణీ చేస్తున్నామని ఎక్కడా ఎరువుల కొరత లేదని జిల్లా వ్యవసాయ అధికారి డి పుల్లయ్య తెలిపారు. శుక్రవారం సత్తుపల్లి మండలం కిష్టారం తుంబూరు గంగారం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలలో యూరియా పంపిణీ ప్రక్రియను పరిశీలించి రైతు వారి అమ్మకాల ప్రక్రియను తనిఖీ నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ నత్రజని ఎరువును అవసరం మేరకు వ్యవసాయ అధికారుల సిఫారసును అనుసరించి వినియోగించాలని, కొంత మొత్తంలో నానో యూరియా నానో డీఏపీలను పిచికారి చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కిష్టారం బేతుపల్లి గ్రామాలలో వ్యవసాయ విస్తరణ అధికారులు చేస్తున్న పంటల నమోదు ప్రక్రియను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి సహాయ వ్యవసాయ సంచాలకుడు వి. శ్రీనివాసరెడ్డి సత్తుపల్లి ఎస్ హెచ్ ఓ టి శ్రీహరి, మండల వ్యవసాయ అధికారి వై శ్రీనివాసరావు వ్యవసాయ విస్తరణ అధికారులు డి నరేష్, ఐ సాయి వాసంతి, కే ఆశాజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలు పడే అవకాశం ఉంది ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**:ఎస్సై హరిత**



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** కల్లూరు మండల ప్రజలకు రైతు సోదరులకు ఎస్సై డి.హరిత అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.కల్లూరు మండలంలో భారీ నుండి అతి భారీ వర్షాలు పడుతున్నందున చెరువులు వాగులు వంకలు అధికంగా పొంగిపొర్లుతున్నాయి కావున ప్రజలందరూ అప్రమత్తమై ఇంటి నుండి బయటకు రావద్దు అని రహదారులపై ఉన్న విద్యుత్ స్తంభాలను తాకరాదని, వాగులు వంకలు అధికంగా పొంగిపొర్లుతున్నాయి కావున అత్యవసరం అయితే తప్ప ఏ ఒక్కరూ ఇంటి నుండి బయటకు రావద్దు అని తెలిపారు. ఎక్కడైనా వరదలు వచ్చి ప్రజలు ఇబ్బందులు పడితే వెంటనే పోలీసులకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రమాదాలను నివారించాల్సిన బాధ్యత, ప్రమాదంలో చిక్కుకున్న వారిని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నది అది మన అందరి బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరూ సహకరించాలని మనవి చేశారు.

## సింగరేణి కార్మికుల సొంతింటికల కొరకు నమూనా బ్యాలెట్ తో అభిప్రాయ సేకరణ



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** సింగరేణి వ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్మికులకు సొంతింటి కల పథకం రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని శనివారం రోజు ఉదయం సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సత్తుపల్లి బ్రాంచ్ నాయకులు ముత్యాల కార్తీక్, గాదె సంపత్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం యూనియన్ నేతలు మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి సొంత ఇల్లు అనేది ఒక కల అని ప్రతి ఒక్క కార్మికుడికి రిటైర్మెంట్ తర్వాత సొంత ఇల్లు ఉండడం లేదని, ఉద్యోగం ఉన్నంతవరకూ ఎంతో గౌరవంగా ఉన్నటువంటి కార్మికులు ఉద్యోగ విరమణ తర్వాత కూడా అదేవిధంగా ఉండాలని సొంత ఇల్లు కట్టుకోవడానికి రిటైర్మెంట్ తర్వాత వచ్చే బెనిఫిట్స్ సరిపోక చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. 60 సంవత్సరాల పాటు కష్టపడి ఉద్యోగ విరమణ తర్వాత విశ్రాంతి తీసుకునే సమయంలో రిటైర్మెంట్ బెనిఫిట్స్ మొత్తం ఇంటికే పెట్టవలసి వస్తుందని, చిన్న ఉద్యోగం చేసుకునే జీవనం గడుపుతున్నామని ఇది చాలా బాధాకర విషయం అని అన్నారు. కార్మికులు ఉద్యోగంలో ఉన్నంతకాలం ఎంత సంతోషంగా ఉన్నారో ఉద్యోగ విరమణ తర్వాత కూడా అంతే సంతోషంగా ఉండాలని తమ రక్తాన్ని చెమటగా మార్చి సింగరేణి కంపెనీ కి తమ జీవి తాన్ని ధారపోసిన కార్మికుడికి సొంత ఇంటి పథకం అమలు చేయవలసిందిగా యాజమాన్యాన్ని కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జేవిఆర్ ఓసి మరియు కిష్టారం ఓసి నాయకులు మంగరాజు, దుర్గాప్రసాద్, సుధాకర్ , మాచర్ల స్ఫూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఏలూరిని సన్మానించిన వసతి గృహ సంక్షేమ అధికారులు



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న తెలంగాణ సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ ఏర్పాటులో కీలక భూమిక వహించిన టిజిఈ జేఏసీ సెక్రెటరీ జనరల్ అండ్ టీజీవోస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావును నిన్న తెలంగాణ వసతి గృహ సంక్షేమ అధికారుల ఫోరం ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో కలసి చిరు సన్మానం చేశారు. ఈ సందర్భంగా జిల్లాలో వసతి గృహ సంక్షేమ అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలను వారి దృష్టికి తీసుకొని వెళ్లారు. ఈ సమస్యలపై ప్రభుత్వ అధికారులతో మాట్లాడి త్వరలోనే పరిష్కరిస్తామని వారు హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ జాయింట్ సెక్రెటరీ హరికృష్ణ కోణార్ తెలంగాణ వసతి గృహ సంక్షేమ అధికారుల ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు కార్యదర్శి ఎన్ నాగేశ్వరరావు కోశాధికారి కె.తిరుపతిరావు సెంటర్ ఫోరం బాధ్యులు పి హనుమంతరావు మరియు వసతి గృహ సంక్షేమ అధికారులు టీ స్టాలిన్ సిహెచ్ నాగమణి బి వసంత మాధురి బాలాజీ నరసింహ రావు రమాదేవి సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# అరటి కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** అరటి తోటలలో గెలలు నరికి వేత పనులు నిర్వహిస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రైతు సంఘం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి జాజిరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అరటి కార్మికుల సమావేశం బేతుపల్లిలో కలగర రమేష్ అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ సత్తుపల్లి, దమ్మపేట,అశ్వరావుపేట, ములకలపల్లి ప్రాంతాల్లో అరటి తోటలు విస్తారంగా ఉన్నాయన్నారు. అరటి గెలలు నరకడానికి క్వింటాలుకు ఒక వెయ్యి రూపాయలు మాత్రమే ఇస్తున్నారు. దీనివలన రోజు కూలి ఒక్క మనిషికి 400 రూపాయలు మాత్రమే వస్తున్నాయని అన్నారు. శ్రమకు తగ్గ ఫలితం రావడం లేదన్నారు. అరటి గెలలు నరికే సందర్భంలో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వం కూలీలను గుర్తించి ప్రమాద బీమా ఇవ్వాలన్నారు. పామాయిల్ కార్మికులు ఐక్యంగా ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో కావూరి వెంకటేశ్వరరావు, నోముల రాజారావు, బండారి నరసింహారావు, బోనగిరి శ్రీను, అల్లిగ నాగేష్, మామిళ్ళ బాబు, సాయిల చంటి తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి విశ్వబ్రాహ్మణ సంఘం

## నూతన కమిటీని సన్మానించిన బీసీ ఐక్యవేదిక..

### రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..** విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గానికి బేరి రామచంద్ర యాదవ్ ఘనంగా శాలువాలతో సత్కరించారు. తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు మరియు మిత్ర బృందం కూడా శాలు వాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. శేరిలింగంపల్లి విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షునిగా శ్రీ మారోజు ప్రభాకర్ చారి, ఉపాధ్యక్షులుగా అంబిడి రఘుచారి, ప్రధాన కార్యదర్శిగా పవిత్ర ఆంజనేయులు చారి ఆర్గ నైజింగ్ సెక్రటరీగా బసవపురం నరేంద్ర చారీ, కోశాధికారిగా పసుమాముల శ్రీధర చారి

గౌరవ సలహాదారుగా వలబోజు మాణిక్య చారి సలహాదారుగా గోవిందాచారి కార్యవర్గంలో వలబోజు రవి కాంతా చారి, పిడిశెట్టి వేణుగోపాల్ వలబోజు శ్రీకాంత్ చారి, సుంకోజ్ సంతోష్ చారి నడిమింటి యాదగిరి లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్య వేదిక అధ్యక్షులు బేరి రామచంద్రయాదవ్ ఆహ్వానం మేరకు పాల్గొని విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘానికి తన పూర్తి మద్దతు తెలియజేస్తూ బీసీ ఐక్యవే దికలోకి మీరు కూడా మిత్ర బృందంగా ఏర్పాటు కొరకు పరస్పర సహకారం కొరకు మాతో పాటు పనిచేయాలని మీ ప్రతి సమస్యలో మేముంటామని చిన్న చిన్న సమస్యలను మీ కార్యవర్గం పరిష్కరించాలని పేర్కొనడం జరిగింది మొత్తంగా మన తెలంగాణ రాష్ట్రంలో బీసీ లవి బానిస బతుకుల లాగా ఆంగ్లేయులు నిజాంరాజులు అదేవిధంగా ఆంధ్ర పెద్దలు, అగ్రవర్ణాల వారు మనల్ని దోచుకుని బానిసలుగానే ఉంచుతున్నారు కాబట్టి మీరందరూ సహకరించి బీసీ ఐక్యవేదిక అన్ని కులాలు అన్ని సంఘాలు మనమందరం కలిసి పోరాటం చేసి రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు పోదామని అధికారం అన్ని సమస్యలకు ఒక మాస్టర్ కీ అని తెలియజేస్తూ మనమందరం కలిసి పనిచేద్దామని చెప్పడం జరిగింది ఈ సమావేశంలో కార్యవర్గ సభ్యులతో పాటు బేరి రామచంద్ర యాదవ్,

బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ శేరి లింగంపల్లి బాపునగర్ గోపి నగర్ అధ్యక్షులు హరి అభిమానంగా యన్ రెడ్డి కుశాల్ రెడ్డి, రఘుచారీ ఉపాధ్యక్షుడు, కృష్ణ చారి, బాల్రాజ్ యాదవ్, రఘు యాదవ్, రాఘవేందర్, గోపి చారి, అభిమానులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేసారు.

# టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ స్టేట్ కన్వీనర్గా గద్దల రమేష్

### నియమక పత్రాన్ని అందిస్తున్న టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రితం



**పాల్వంచ, అక్షిత న్యూస్ :** టీపిసిసి ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర కన్వీనర్ గా పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మాజీ సర్పంచ్ గద్దల రమేష్ ని నియమిస్తూ టీపీసీసీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం శనివారం ఆయన నివాసంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గద్దల రమేష్ మాట్లాడుతూ గత 10 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారం లేకపోయినా పార్టీకి కట్టుబడి ఉండి పార్టీ కోసం పనిచేసిన నాకు రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర కన్వీనర్ గా నియమించినందుకు గద్దల రమేష్ ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

నా మీద నమ్మకంతో నాకు ఈ పదవి ఇచ్చిన ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరిగారి ప్రీతంకి ,ఏఐసీసీ అధ్యకులు మల్లికార్జున్ ఖర్గేకి, ఏఐసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మెన్ రాజేంద్ర పౌలు గౌతంకి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి, రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి అటవీ శాఖ కార్పొరేషన్ చైర్మన్ భద్రాద్రి జిల్లా డీసీసీ అధ్యక్షులు పోదే%శీ% వీరయ్యకి ధన్యవాదములు గద్దల రమేష్ తెలిపారు.

# నేడు ఉచిత వైద్య శిబిరం...

### అమేదా హాస్పిటల్స్ సౌజన్యంతో కళ్ళు ఆరోగ్య పరీక్షలు
### ఉదయం 9 గంటల నుంచి 12 వరకు
### ముఖ్యఅతిథి పటాన్‌చెరు ఇన్స్పెక్టర్ వినాయక్ రెడ్డి



**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి.** పటాన్‌చెరు పట్టణంలోని శ్రామిక్ భువన్ లో ఆమేదా ఆస్పత్రి సౌజన్యంతో మంజీర విజ్ఞాన కేంద్రం, సిఐటియు ఆధ్వర్యంలో ఉచిత( కళ్ళు) వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మంజీరా విజ్ఞాన కేంద్రం ప్రతినిధులు అర్జున్,అబ్దుల్ బాసిత్,సుదర్శన్ రెడ్డిలు తెలిపారు,పటాన్‌చెరు ఆమేదా హాస్పిటల్స్ సౌజన్యంతో అమెరికన్ లేజర్ ఐ హాస్పిటల్స్ నిపుణులైన డాక్టర్ల బృందంచే కళ్ళు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి మందులు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించే ఈ ఉచిత వైద్య శిబిరమును పటాన్‌చెరు సర్కిల్ ఇన్ స్పెక్టర్ వినాయక్ రెడ్డి ప్రారంభిస్తారన్నారు. పటాన్‌చెరు పట్టణ ప్రజలు,కార్మికులు మరియు కుటుంబ సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

# వినూత్న పరిష్కారాలతో విధాన నిర్ణయాలు

## కౌటిల్య కాలోక్వీలో నిపుణుల సూచన

## విజయవంతంగా ముగిసిన పబ్లిక్ పాలసీ వార్షిక సమావేశం







**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి.** ప్రజా విధానాన్ని రూపొందించడంలో అంతర్-విభాగ విధానాలు, వినూత్న పరిష్కారాలు,సహకార ప్రయత్నాలు అవసరమని నిపుణులు అభిప్రాయపడ్డారు. కౌటిల్య స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కేఎస్ పీపీ) మూడో వార్షిక సమావేశాన్ని 'కౌటిల్య కాలోక్వీ' పేరిట శనివారం విజయవంతంగా నిర్వహించింది. 'అస్థిర, అనిశ్చిత, సంక్లిష్టమైన, అస్పష్టమైన (వీయూసీఏ) ప్రపంచం ద్వారా మార్గనిర్దేశనం'ఇతివృత్తంగా నిర్వహించిన ఈ సదస్సు ప్రపంచ, జాతీయ సవాళ్లను ఎదుర్కోవడానికి ఆలోచనాపరులు, పండితులు (స్కాలర్లు) అభ్యాసకులు, విద్యార్థులను ఒకచోట చేర్చింది.రోజంతా జరిగిన ఈ కార్యక్ర మంలో ప్యానెల్ చర్చలు, పత్ర సమర్పణ,నిర్దిష్ట పనిని పూర్తిచేయడానికి నిర్దేశిత సమయం (పాలసీ స్ప్రింట్) తదితరాలు ఉన్నాయి.జ్ఞాన మార్పిడి,విధాన ఆవిష్కరణలకు క్రియాశీలకమైన వేదికగా ఈ సమావేశం తోడ్పడింది.'భారతదేశానికి ఫిన్ టెక్ ముందుకు సాగే మార్గం', 'స్థిరమైన భవిష్యత్తు: వీయూసీఏ ప్రపంచంలో వాతావరణ విధానం' పేరిట ప్యానెల్ చర్చలను నిర్వహించారు .ఫిన్ టెక్ చర్చలో ఇండియా బ్లాక్ చైన్ ఫోరం అధ్యక్షుడు ప్రసన్న లోహర్,మాస్టర్ కార్డ్ దక్షిణాసియా అధిపతి అభిషేక్ లాహిరి,డీవీజీ గ్రూపు వ్యవస్థాపకుడు,ముఖ్య కార్యనిర్వహణాధికారి రాఘవన్ వెంకటేశన్ పాల్గొన్నారు.ఈ చర్చలను కౌటిల్య అసిస్టెంట్ డీన్ (పరిశోధన) డాక్టర్ అమ రేంద్ర పాండే సమన్వయం చేశారు. స్థిరమైన భవిష్యత్తుపై జరిగిన చర్చలో క్లైమేట్ ట్రెండ్స్ డైరెక్టర్ ఆర్తి ఖోస్లా, ఏథర్ ఎనర్జీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సుబ్రతా మిత్రా, సస్టైనబిలిటీ సొల్యూషన్ రీసైకల్ లీడ్ డాక్టర్ స్వాతి సింగ్ పాల్గొన్నారు.ఆయా చర్చలలో ప్రధానంగా వాతావరణ మార్పు, పర్యావరణ, సామాజిక పాలన (ఈఎస్జీ) కార్యక్రమం, ఆర్థిక వృద్ధి, సామాజిక సమానత్వం, పర్యావరణ బాధ్యతలను పరిశీలించడంతో పాటు కార్బన్ సుంకాలు,స్థిరమైన వాణిజ్య పద్ధతులు వంటి ప్రపంచ విధానాల గురించి చర్చించారు.ఆర్థిక స్థితిస్థాపకత, ఈఎస్జీ విధానాలు, డిజిటల్ గవర్నెన్స్,కృత్రిమ మేధస్సు (ఏఐ), జియోపాలిటిక్స్, సమ్మిళిత పాలన వంటి ఇతివృత్తాలపై విద్యార్థులు, పరిశోధకులు, విద్యావేత్తలు పరిశోధనా పత్రాలను సమర్పించారు.ఇక పాలసీ స్ప్రింట్ లో స్థిరత్వం, పట్టణ పాలన,సాంకేతిక అంతరాయంపై దృష్టి సారించి, వినూత్నమైన, ఆధార సహిత,అందుబాటులోని విధాన ప్రతిపాదనలను రూపొందించారు.అంతేగాక, జట్ల మార్గదర్శకత్వం,నిపుణుల అభిప్రాయం,విధాన అభ్యాసకులతో పరిచయాలను పొందారు.ఈ చర్చలు, చొరవల ద్వారా కార్యాచరణపై లోతైన అవగాహనతో పాటు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకునే విధాన సిఫార్సులను రూపొందించడానికి ప్రయత్నించారు.ఈ సమావేశం నుంచి వెలువడే ఆలోచనలు భవిష్యత్తు పద్ధతులను తెలియజేస్తాయని,సమ్మిళిత, డేటా-ఆధారిత,స్థిరమైన పాలన చట్రాలను పెంపొందిస్తాయని కేఎస్ పీపీ విద్యార్థులు భావిస్తున్నారు.

# చలో ప్రజాభవన్ విజయవంతం చేసిన కార్మికులకు విప్లవ జేజేలు



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులంతా అనేక నిర్బంధాలను, ఆటంకాలను దాటుకొని చలో ప్రజా భవన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కాంట్రాక్టు కార్మికులందరికీ జాయింట్ యాక్షన్ కమిటీ విప్లవ జేజేలు తెలియజేస్తుంది అని ఈ సందర్భంగా ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం రీజియన్ అధ్యక్షులు అమర్లపూడి శరత్ మాట్లాడుతూ సింగరేణిలో కాంటాక్ట్ కార్మికుల శ్రమతోనే సింగరేణి కి లాభాలు వస్తున్నాయని, వారికి 20 వేల లాభాల వాటా చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన కనీస వేతన జీఒల విడుదలలో కూడా జాప్యం జరుగుతున్నదని ఫలితంగా కాంట్రాక్ట్ కార్మికుల యొక్క వేతనాలు పెరగడం లేదని ఆయన తెలియజేశారు. ఇతర ప్రభుత్వ పరిశ్రమలలో చెల్లిస్తున్న విధంగా సింగరేణిలో కూడా జీవో కు అదనంగా వేతనాలను చెల్లించాలని దీని మూలంగా రాష్ట్ర ప్రభుత్వంపై ఒక్క రూపాయి కూడా భారం పడదని ఆయన తెలియజేశారు. సింగరేణి సాధిస్తున్న లాభాలలో కాంట్రాక్ట్ కార్మికుల శ్రమ ఉన్నదని దానికి అనుగుణంగానే 20 వేలు లాభాల వాటా చెల్లించాలని కోరారు. గతంలో సింగరేణి యాజమాన్యం హామీ ఇచ్చినటువంటి సెలవులు ఈఎస్ఐ, క్యాటగిరి ఆధారంగా వేతనాలు తదితర సమస్యల పరిష్కారంలో యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని తెలియజేశారు. కార్మికుల వినతిపై స్పందించిన ఉపముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికుల యొక్క శ్రమ ఉన్నదని దానికి అనుగుణంగా వారి యొక్క వేతనాలు పెంచేందుకు,లాభాల వాటా పెంచేందుకు, ఇతర అన్ని రకాల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. దీనికొసం అవసరమైతే అన్ని కార్మిక సంఘాలను పిలిచి యాజమాన్యం సమక్షంలో చర్చలు జరుపుతానని హామీ ఇచ్చారు.మ అన్నారు.ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం తో కలిసి జేఏసీ నాయకత్వం సింగరేణి సిఎండి ఎన్ .బలరాం నాయక్ మరియు కార్మిక శాఖ మంత్రి జి వివేక్ వెంకట స్వామిని కలిసి సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సమస్యలు కనీస వేతనాలు జి.ఒల పై చర్చించడం జరిగింది. కార్మిక శాఖ మంత్రి జి. వివేక్ వెంకటస్వామి స్పందిస్తూ త్వరలోనే రాష్ట్ర ంలో కాంట్రాక్ట్ కార్మికుల యొక్క వేతనాలను పెంచుతామని. రాష్ట్ర ప్రభుత్వం పెంచాల్సిన వేతనాలను పెంచిన అనంతరం సింగరేణిలో అదనంగా చెల్లించాల్సాన వేతనాల గురించి చర్చిస్తామని. మిగతా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు అన్నారు. సింగరేణి సిఎండి బలరాం నాయక్ రాష్ట్ర ప్రభు త్వం ఇచ్చిన గైడ్లైన్స్ అనుగుణంగా వేతనాలు అమలు చేస్తామని మిగతా సమస్యలైన ఈఎస్ఐ అమలు, పెయిడ్ హాలిడేస్ , 15 లక్షల నష్టపరిహారం కేటగిరి ఆధారంగా వేతనాలు చెల్లించడం తదితర అంశాలను త్వరలోనే పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు అన్నారు.

మంత్రులు, సిఎండిలు కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై స్పందించి హామీలు ఇచ్చినందుకు సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటి తరపున ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అన్నారు .ఇచ్చిన హామీలను అమలు చేయని , పక్షంలో హామీల అమలు కోసం భవిష్యత్ పోరాటాలకు కార్మికులు సిద్ధంగా ఉండాలని సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ కాంట్రాక్ట్ కార్మికులకు పిలుపునిచ్చింది.ఈ కార్యక్రమానికి సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

# నాగరత్నమ్మ మృతి బాధాకరం

## బొల్లం మల్లయ్య యాదవ్



**అక్షిత న్యూస్ మునగాల** ఈరోజు గణపవరం గ్రామంలో మద్దూరి రామ్ రెడ్డి మద్దూరి సత్యనారాయణ రెడ్డి తల్లి గారైన నాగరత్నమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న కోదాడ మాజీ శాసనసభ్యులు, పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్ గారు వారి పార్థివదేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మునగాల మండల పార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్, నాగిరెడ్డి మరియు గ్రామశాఖ అధ్యక్షులు రామ్మోహన్ చారి, జితేందర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్ మరియు బండారు ముత్తయ్య తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

# నెక్కొండను మున్సిపాలిటీగా చేయాలని ప్రభుత్వ సలహాదారుకు టీపీసీసీ సభ్యుడి విజ్ఞప్తి



**నర్సంపేట అక్షిత ప్రతినిధి:** నెక్కొండను మున్సిపాలిటీగా ఏర్పాటు చేయాలని కోరుతూ టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవ రెడ్డి, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, ప్రభుత్వ విప్ మరియు డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్‌ల సారథ్యంలో ఈ బృందం నరేందర్ రెడ్డిని కలిసింది. నెక్కొండ పట్టణం ఇప్పటికే గణనీయమైన జనాభాతో అభివృద్ధి చెందుతోందని, భవిష్యత్తులో మరింత విస్తరించే అవకాశాలు ఉన్నాయని ఈ సందర్భంగా రంజిత్ రెడ్డి వివరించారు. ఒక మున్సిపాలిటీగా రూపాంతరం చెందితే, స్థానిక ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు, పట్టణ ప్రణాళిక, పారిశుద్ధ్య సేవలు మరియు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందుబాటులోకి వస్తాయని ఆయన నరేందర్ రెడ్డికి వివరించారు. ఈ పరిణామం చుట్టుపక్కల గ్రామాల ఆర్థిక వ్యవస్థకు కూడా ఊతమిస్తుందని పేర్కొన్నారు.వినతిపత్రం స్వీకరించిన అనంతరం, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. నెక్కొండను మున్సిపాలిటీగా మార్చడానికి ఉన్న అవకాశాలను పరిశీలించి, తగిన చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. నరేందర్ రెడ్డి హామీతో నెక్కొండ ప్రజల ఆశలు మరింత బలపడ్డాయని రంజిత్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు లావుడ్యా తిరుమల్, ఆవుల శ్రీనివాస్ మరియు మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దుర్గా మాత ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా బచ్చు శ్రీనివాస్



**వలిగొండ /అక్షిత న్యూస్:** శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న శ్రీ దుర్గా మాత శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ 2025 అధ్యక్షులుగా బచ్చు శ్రీనివాస్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవీ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని నాకు ఈ విధమైన అవకాశాన్ని కల్పించిన శివాజీ యువజన సంఘం సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. గౌరవ అధ్యక్షులుగా మైసొల్ల రాంనర్సు ప్రధాన కార్యదర్శులుగా మైసొల్ల శ్రీకాంత్, రేగురి అమరేందర్, కుంభం వెంకటరమణారెడ్డి కోశాధికారిగా మాటూరి కృష్ణ పాతకోట నరేష్ ఉపాధ్యక్షులు కూర వెంకటేష్ బుంగమట్ల శ్రీకాంత్, దంతూరి అరుణ్ కుమార్, కీర్తి వెంకటేష్, మైసొల్ల ప్రవీణ్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో బోళ్ల సుదర్శన్ అప్పిశెట్టి సంతోష్, గంగాధరి దయాకర్, పిట్టల ఋషికేశవులు మైసొల్ల రమేష్, మైసొల్ల మత్స్యగిరి, నీరుడు కృష్ణ ప్రసాద్, డోగిపర్తి సంతోష్, బుంగమట్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## రామన్నపేట కోర్టులో లోక్ అదాలత్ ద్వారా 491 కేసులు పరిష్కారం

### లోక్ అధాలత్ ను వినియోగించుకున్న కక్షిదారులు






**రామన్నపేట అక్షిత ప్రతినిధి** రామన్నపేట కోర్టు పరిధిలో మొత్తం 491 కేసులకు పరిష్కారం లభించింది. శనివారం నాడు రామన్నపేట సీనియర్ సివిల్ జడ్జ్ జి.సబిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్.శిరీష, అదనపు జూనియర్ సివిల్ జడ్జి వి.రత్న కుమారి లు కలిసి కోర్టు హల్ లో నేషనల్ లోక్ అధాలత్ ను నిర్వహించారు. రామన్నపేట జ్యుడిషియల్ సంబంధించి రామన్నపేట, వలిగొండ, మోత్కూరు, అడ్డగుడూరు స్టేషన్ పరిధిలో క్రిమినల్ కేసులు 107, ప్రీ లిటికేషన్ కేసులు 32, భూ వివాద కేసులు 04, ఇతర పిట్టి కేసులు 348 పరిష్కరించుకున్నారు. అనంతరం జడ్జీ మాట్లాడుతూ క్షణిక ఆవేశాలతో అప్పటి పరిస్థితులలో కేసులు పెట్టుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ డబ్బులు, సమయం వృధా చేసుకోవడం బదులు రాజమార్గమే యాజమార్గంగా కోర్టు పరిధిలో నిర్వహించే లోక్ ఆధాలత్ వినియోగించుకొని సమస్యలు పరిష్కరించుకోవడానికి కక్షిదారులు ముందుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ లు, వివిధ పోలీస్ స్టేషన్ ల సిబ్బంది, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ డిప్యూటేషన్లకు అడ్డూ అదుపు లేదు



### డిఇఓపై చర్యలు తీసుకోవాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి డిమాండ్

**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ :** విద్యాశాఖలో అక్రమ డిప్యూటేషన్లకు అడ్డూ అదుపు లేకుండా పోతుందని భారత విద్యార్థి ఫెడరేషన్ నల్లగొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్ అన్నారు. శనివారం నల్గొండలో వారు మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో విద్యాశాఖలో అక్రమ డిప్యూటేషన్ లకు అడ్డు అదుపు లేకుండా ఇష్టరీతిగా చేస్తున్నారన్నారు. నల్లగొండ జిల్లాలో దాదాపుగా 18 మంది ఉపాధ్యాయులను అక్రమంగా వర్క్ అడ్జస్మెంట్ జీవో నెంబర్ 25 కు భిన్నంగా జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి విద్యార్థుల భవిష్యత్తు కొరకు కాకుండా ఉపాధ్యాయుల స్వప్రయోజనాల కొరకు వారు పనిచేస్తున్నారు. పని చేస్తున్న పాఠశాలలో అవసరం ఉన్నప్పటికీ వారిని అక్కడ పని చేనియకుండా పీఏపల్లి, చందంపేట, నాంపల్లి, కొండమల్లేపల్లి, శాలిగౌరారం, అడవిదేవులపల్లి, చండూరు, నార్కట్ పల్లి, గుర్రంపోడు మొదలైన మండలాల నుండి నల్లగొండకు దగ్గరగా ఉన్న పాఠశాలలకు అవసరం లేకున్నప్పటికీ డిప్యూటేషన్ వేశారు. ఉదాహరణకు నాంపల్లి మండలంలోని నర్సింహులగూడెంలో ఇద్దరు ఉపాధ్యాయులు ఉండవలసింది ఉన్నది. వారిలో ఒకరిని డిప్టేషన్ వేశారు. అది కూడా ఒక ప్రధానోపాధ్యాయురాలను అనారోగ్యం పేరుతో ఈ విధంగా వేయటం ఏమిటని, మా ప్రధానో పాధ్యాయురాలు మాకే పంపించాలని సోమవారం రోజు గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ కి నర్సింలగూడం విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామస్తులు వచ్చి విన్నవించుకున్నారు. వెంటనే స్పందించిన కలెక్టర్ డీఈఓపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఆ ఉపాధ్యాయురాలును నరసింహుల గూడానికి పంపించాలని ఆదేశాలు జారీ చేశారు. అయితే డీ.ఈ.ఓ ప్రొసీడింగ్ నెంబర్:3327/బి2-2025 పేరుతో తేది:9 సెప్టెంబర్,2025. రోజు ఆర్డర్ ఇచ్చి వెనక్కు పంపించారు. అదే రోజు అదే ఆర్డర్ను అబియన్స్ లో పెట్టి మరల కలెక్టర్ అప్రూవల్ తో వారు ఇంకొక ఆర్డర్ ఇచ్చి పులిపలుపులో పనిచేయాలని అనడం ఎంతవరకు సమంజసం అని ? ఒకే రోజు రెండు భిన్నమైన ఆర్డర్లు ఇవ్వడం! ఒకటేమో నర్సింల గూడెంకు వెళ్ళమని, రెండోది పులిపలుపుల లో ఆమె సేవలు అవసరం లేకున్నా అక్కడికి తిరిగి పంపడం వెనుక రాజకీయ పలుకుబడి ఉందని, ఇలాంటివి అధికారులు మానుకోవాలని పేద విద్యార్థుల కోసం పనిచేయాలని, విద్యార్థుల ఉపాధ్యాయుల నిష్పత్తి ప్రకారం ఎక్కడ విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండి ఉపాధ్యాయులు ఎక్కువగా ఉన్నప్పుడే సర్దుబాటు చేయాలి గాని అవసరం లేకున్నా ఉపాధ్యాయుల స్వప్రయోజనాల కోసం వేస్తున్న డిప్టేషన్లు రద్దుచేసి పేద విద్యార్థులు న్యాయం చేయాలని వారు కోరారు. ప్రభుత్వం విడుదల చేసిన సర్దుబాటు జీ.వో 25 ను పాటించాలని లేకుంటే విద్యాశాఖ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి న్యాయం చేసే వరకు పోరాటం చేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నరసింహులగూడెం విద్యార్థులు వారి తల్లిదండ్రులు విద్యార్థి సంఘాల వాళ్ళు పాల్గొన్నారు. అలాగే కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు కుర్ర సైదా నాయక్ మారుపాక కిరణ్, ధీరావత్ వీరన్న నాయక్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ, అనుబంధ కార్మిక సంఘం

### ఫెడరేషన్ ఐఎన్టియుసి అధ్యక్షులుగా నల్లమధు ప్రకాష్ రెడ్డి..



**తెల్లాపూర్ అక్షిత ప్రతినిధి.** కార్మికుల హక్కుల కొరకు ఐ ఎన్ టి యు సి రాజి లేని పోరాటం చేస్తుందని కొల్కురి నర్సింహారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం ఫెడరేషన్ ఐఎన్టియుసి స్థానిక రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో తెలిపారు. ఆశాఖ రాష్ట్ర భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం ఫెడరేషన్ ఐఎన్టియుసి, సంగారెడ్డి జిల్లా ఐఎన్టియుసి అధ్యక్షులు కోల్కురి నరసింహారెడ్డి మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లా పటాన్ చేరు నియోజక వర్గం తెల్లాపూర్ మునిసిపాలిటీ కీ చెందిన నల్ల మధుప్రకాష్ రెడ్డి నీ తెల్లాపూర్ మునిసిపాలిటీ భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘం ఫెడరేషన్ ఐఎన్టియుసి అధ్యక్షులుగా నియమించామని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో 15 లక్షల పైచిలుకు భవన నిర్మాణ ఇతర రంగంలో కార్మికులు పనిచేస్తున్నారని అలాగే తెల్లాపూర్ మునిసిపాలిటీ లోనే సుమారు 50 వేల పై చిలుకు కార్మికులు నిర్మాణ రంగంలో పనిచేస్తున్నారని వారి శ్రేయస్సు కొరకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అఖిల భారత ఐఎన్టియుసి అధ్యక్షులు డా జి సంజీవ రెడ్డి జాతీయ అధ్యక్షులు ఆర్ సి కుంతియా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి డా వివేక్ వెంకటస్వామి స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి రాష్ట్ర ఐ ఎన్ టి యు సి పనిచేస్తుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యకులు రవిగౌడ్ తెల్లాపూర్ మునిసిపాలిటీ కాంగ్రెస్ నాయకులు నవారి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీలు ముత్యాలు పటేల్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగాలు వృధా కానివ్వం







## యోధుల స్ఫూర్తితో బలమైన పోరాటాలు

### రంగయ్య అంతిమ యాత్రలో పాడే మోసిన రంగారెడ్డి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** పీడిత ప్రజల కోసం ఆనాడు చేసిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అమరుల త్యాగాల వృధా కానీవ్వమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు కన్నెకంటి రంగయ్య అంతిమ యాత్ర శనివారం మిర్యాలగూడ మండలం యాద్గారుపల్లి గ్రామంలో నిర్వహించారు. ముందుగా రంగయ్య పార్దిహదేహంపై ఎర్ర జెండా కప్పారు. పాడే మోసి నివాళ్ళలర్పించారు. నియోజకవర్గ వ్యాప్తంగా కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరిగిన సభలో జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ భూస్వాములు, రాజాకార్లు, నిజాం నవాబులకు వ్యతిరేకంగా పేదల పక్షాన పోరాటాలు సాగించారన్నారు. చిన్నప్పటినుండి ఎర్రజెండాకు ఆకర్షితులై ఎర్రజెండా చేపట్టిన ఉద్యమాలలో దళ కమాండర్ గా పనిచేశారని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అనేక చోట్ల జరిగిన పోరాటాలలో రంగయ్య ప్రత్యక్షంగా పాల్గొని పేదల సమస్యలు పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించారు. అజ్ఞాతం, జైలు జీవితాన్ని గడిపి, ఎన్నో నిర్బంధాలు ఎదుర్కొని ప్రజల పక్షాన పోరాటాలు చేశారన్నారు. నాటి ఉద్యమంలో రంగయ్య ధైర్య శాలీగా వ్యవహరించేవారని ప్రతి పోరాటంలో ఆయన ముందుండి నడిపేవారన్నారు. ఎర్రజెండా ద్వారానే సమసమాజ స్థాపన జరుగుతుందని, ప్రపంచానికి ఎర్రజెండే ప్రత్యామ్నమన్నారు న్నారు. రంగయ్య చూపిన మార్గంలో భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు. రంగయ్య ఆశయ సాధన కోసం కార్యకర్తలకు కృషి చేయాలన్నారు. పేద ప్రజల పక్షాన పోరుబాట సాగించాలని అప్పుడే అమరులకు నిజమైన నివాళులన్నారు. రంగయ్య మృతి పట్ల పలు రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు అభిమానులు సానుభూతిపరులు నివాళులర్పించారు. సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు ఫోన్లో సంతాపం ప్రకటించారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు, జూలకంటి రంగారెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లక్ష్మీనారాయణ, వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.రవినాయక్, చౌగాని సీతారాములు, డా.మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు, అయూబ్, ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వస్కుల మట్టయ్య, జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, ఎండి సయీద్, ఉదయ్, కాంగ్రెస్ నాయకులు గాయం ఉపేందర్ రెడ్డి, గుండు నరేందర్, లింగయ్య సిపిఎం నాయకులు దేశిరాం నాయక్, గోవర్ధన, రామచంద్ర, రమేష్, కరిమున్నిసా సంతాపం ప్రకటించారు.

# పీహెచ్డీ పొందిన జావీద్‌ను సన్మానించిన ముస్లిం వెల్ఫేర్ ఆర్గనైజేషన్



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** మిర్యాలగూడ నియోజకవర్గం వేములపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ షేక్ జావిద్ ఉస్మానియా యూనివర్సిటీ ఓరియంటల్ తెలుగు విభాగం ఆధ్వర్యంలో తెలుగులో ముస్లింవాద సాహిత్యం-సామాజిక వాస్తవికత అనే అంశంపై పీహెచ్డీ పూర్తి చేసి ఈ నెల 11న ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు విభాగం నుంచి పీహెచ్డీ పట్టా అందుకున్న సందర్భంగా మిర్యాలగూడ ముస్లిం వెల్ఫేర్ ఆర్గనైజషన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక మస్జిద్ సరాయే మీరాలంలో పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు. డ్రై ఫ్రూట్స్ స్వీట్స్ పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఆర్గనైజషన్ బాధ్యులు ఖాజా హామీదుద్దీన్, ఎండి. అస్లాం, ఎండి. అయూబ్, ఎండి.నాహీద్ లు మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గం, పట్టణంలోనే ముస్లిం యువకుడు ముస్లింవాద సాహిత్యం-సామాజిక వాస్తవికత అనే అంశంపై పరిశోధనాత్మక థీసీస్ సమర్పించి తొలి సారి డాక్టర్ ఆఫ్ ఫిలోసోఫీ (పిహెచ్డి) పట్టా పొందడం అభినందనీయమని అన్నారు. పరిశోధనాత్మక వ్యాసం రాసినందుకు ఆయనను పలువురు సన్మానించారు.రాబోయే రోజులలో డాక్టర్ షేక్ జావిద్ ఉన్నత శిఖరాలకు ఎదిగి, పేద పిల్లల విద్యాభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సభ్యులు జహాంగిర్ అలీ, ఎం.ఎ.మన్నాన్, కైసర్, ఎండి.జానీ, పర్వేజ్, అజీముద్దీన్, నవాజ్, నజీర్, మౌజన్ మహిమూద్ అలీ, ఆరిఫ్ అలీ, ముజీబ్, మొయీద్, జుబేర్, అబ్బాస్, రజాఖాద్రి, సలాఖాద్రి, పాల్గొన్నారు.

# మద్దనాల లింగయ్య మృతి బాధాకరం

### కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి



**అక్షిత న్యూస్ మునగాల** మునగాల మండలం జగన్నాధపురం గ్రామానికి చెందిన మద్దనాల లింగయ్య మృతి బాధాకరమని కోదాడ నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లమాధ ఉత్తం పద్మావతి రెడ్డి అన్నారు శనివారం జగన్నాధపురం గ్రామంలోని ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు మండల అధ్యక్షుడు మాజీ ఎంపీపీ ఎలక బిందు నరేందర్ రెడ్డి సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్ జగన్నాధపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్సూరు మాజీ సర్పంచ్ మల్సూర్ వై మల్లయ్య వై మల్లయ్య వీరబోయిన గురవయ్య కార్యకర్తలు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# పాల సోమయ్య పార్థివదేహానికి కాంగ్రెస్ పార్టీ శ్రద్ధాంజలి

### కసిరెడ్డి రాంరెడ్డి నేతృత్వంలో

### నివాళులర్పించిన కాంగ్రెస్ కార్యకర్తలు

### గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రూ. 5000 రూపాయలు అందజేత

### గ్రామ ప్రజల కష్టాల్లో అండగా నిలిచిన సోమయ్య

### గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కసిరెడ్డి రాంరెడ్డి



**నాగారం అక్షిత న్యూస్ :-** మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో అభ్యుదయ వాది పాల సోమయ్య అనారోగ్యం కారణం చేత మృతిచెందగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కసిరెడ్డి రామిరెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మృతుని పార్థివ దేహానికి పుష్పమాలలతో నివాళు లర్పించి మృతుని కుటుంబానికి రూ.500 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కసిరెడ్డి రామిరెడ్డి మాట్లాడుతూ పాల సోమయ్య గ్రామ ప్రజలతో కలుపుగోలుగా, స్నేహపూర్వకంగా, శాంతి చాటి అందరిని దగ్గర చేసుకునే స్వభావంతో పేరు తెచ్చుకున్న పెద్దమనిషి అని తెలిపారు. గ్రామంలో అందరికీ ఏదైనా సమ స్యలు ఉంటే అండగా నిలిచేవాడని, ఎవరు వేరుపడ కుండా చూసిన వ్యక్తి ఇక మనకు లేరని మనందరికీ బాధాకరం అని అన్నారు. ఆయన సామరస్యాన్ని కాపాడిన తీరు విశేషం, గ్రామాన్ని ఐక్యంగా ఉంచ డమే ఆయన జీవన విధానం అని తెలిపారు. అలాం టి వ్యక్తి మృతితో మన గ్రామానికి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్ర యాదగిరి, పానుగంటి నరసిం హారెడ్డి, మండల జనరల్ సెక్రెటరీ నాతి వెంకన్న, మాజీ ఎంపీటీసీ నాతి పద్మ వీరమల్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ మందుల వెంకన్న, దేవాలయ చైర్మన్ గట్టు లక్ష్మీకాంత్, సింగిల్ విండో డైరెక్టర్ రావుల సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విశాఖ వెంకట్ రెడ్డి, కల్లెట్లపల్లి రమేష్, ముదిరెడ్డి శేఖర్ రెడ్డి, బత్తుల కరుణాకర్,

భాను ప్రకాష్, బొందకొల్ల సురేష్, భాషమల్ల సుందరయ్య, బుషిగంపల యాకయ్య, యాదగిరి, ఇమ్మానియేల్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళపై దాడి చేసిన ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు

**14 రోజులు రిమాండ్**

**అడ్డగూడూరు ఎస్సై వెంకటరెడ్డి**



**అడ్డ గూడూరు, అక్షిత ప్రతినిధి :** మహిళపై అసభ్యంగా ప్రవర్తించి దాడి చేసిన ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు నమోదు చేసినట్లు అడ్డగూడూరు ఎస్సై వెంకట్ రెడ్డి పత్రిక ప్రకటనలో తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. అడ్డగూడూరు మండల పరిధిలోని వెల్దేవి గ్రామానికి చెందిన ఉడుగు జయమ్మ భర్త మారయ్య అనే మహిళ తన తల్లి గారి గ్రామమైన ఆజీంపేట గ్రామంలో సొంతం ఇల్లు ఉంది, తన అవసరాల కొరకు తన ఇంటిని అమ్ముకోవడం జరిగిందని, అజింపేట లో ఉన్న తన సొంత ఇంటి విషయంలో తన సొంత తమ్ముడైన పరశు రాములతో గత కొద్ది రోజుల నుంచి గొడవలు జరుగుతున్నాయన్నారు . 12 /09/ 2025 రోజున మధ్యాహ్నం ఉడుగు జయమ్మ,ఆమె కొడుకు స్వామి తో కలిసి తన తల్లిని చూడడానికి అజింపేట గ్రామానికి వెళ్లారు. తన తల్లి ఇంటి వద్ద లేకపోవడంతో తమ్ముడు పరుశురాములు ఇంటికి వెళ్ళగా ఆ సమయంలో తన తమ్ముడు , జయమ్మతో గొడవకు దిగినారు. అక్కడే ఉన్న తన బాబాయి కొడుకు ఇటికాల కుమార్, జయమ్ము తో గొడవ పడుతుండగా తన కొడుకు స్వామి అడ్డుకోగా, ఇటికాల పరుశరాములు, ఇటికాల శ్రీను, ఇటికాల కుమార్ కలిసి విచక్షణ రహితంగా కర్రలతో కోడుతుండగా అడ్డుకోబోయిన జయమ్మ ను ఆ ముగ్గురు వ్యక్తులు అసభ్యకరంగా ప్రవర్తించి మహిళను కొట్టారని తెలిపారు. వెంటనే చుట్టుపక్కల వారు 100 నెంబర్ కు ఫోన్ చేయగా ఘటన స్థలానికి పోలీసులు వెళ్లి ఆ ముగ్గురిని అదుపులో తీసుకొని పోలీస్ స్టేషన్కు తరలించడం జరిగిందని తెలిపారు. ఈ విషయంపై ఉడుగు జయమ్మ అడ్డగూడూరు పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేయగా, విచారించి ఆ ముగ్గురిని వ్యక్తులపై కేసు నమోదు చేసి, రామన్నపేట కోర్ట్ జడ్జి గారి ముందు ప్రవేశపెట్టగా , జడ్జి ముగ్గురు వ్యక్తులను 14 రోజులపాటు రిమాండ్ విధించారన్నారు. ముగ్గురు వ్యక్తులను అడ్డగూడూరు పోలీసులు శనివారం నల్లగొండ జైలుకు తరలించినట్లు ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు.

## ఆర్యవైశ్య పేద విద్యార్థులకు స్కాలర్షిప్ పంపిణీ..

**ఆవోపా అధ్యక్షులు ఇమ్మడి రమేష్**



**కోదాడ అక్షిత ప్రతినిధి:** కోదాడ ఆర్యవైశ్య అఫీషియల్స్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్ అవోపా ఆధ్వర్యంలో ఆదివారం పేద ఆర్యవైశ్య విద్యార్థులకు స్కాలర్షిప్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పట్టణ అవోపా అధ్యక్షుడు ఇమ్మడి రమేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆవోపా 21వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని పేద ఆర్య వైశ్య విద్యార్థులకు మెరిట్ స్కాలర్షిప్లను, పేద ఆర్యవైశ్య వృద్ధ మహిళలకు పెన్షన్లను ఈ కార్యక్రమంలో అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. మహిళలకు వివిధ పోటీలను, విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, చిత్రలేఖన పోటీలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. స్థానిక గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో నిర్వహించే వార్షికోత్సవ వేడుకలలో పట్టణ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి

**సిపిఐ ( ఎం )**



**నార్కట్ పల్లి, అక్షిత న్యూస్:** వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట ఉత్సవంలో భాగంగా సిపిఐ ( ఎం) రాష్ట్ర కమిటీ సెప్టెంబర్ 10 నుండి 17 వరకు ప్రతి శాఖలో జెండా ఆవిష్కరణ చేయాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా శనివారం ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో కల్లూరు యాదమ్మ అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ కుమ్మరి శంకర్ మాట్లాడుతూ ముందు వచ్చిన చెవుల కంటే వెనక వచ్చిన కొమ్ములకే బలం ఎక్కువగా ఉంటుందన్ని తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో 4500 మంది కమ్యూనిస్టులు ప్రాణాలు అర్పిస్తే ప్రత్యేక తెలంగాణ ఏర్పడి 12 సంవత్సరాలు కావస్తున్న సాయుధ తెలంగాణ పోరాటాన్ని అధికారికంగా నిర్వహించడానికి ఈ ప్రభుత్వాలకు మనసు రావడం లేదన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నడిపించింది అసలు కమ్యూనిస్టులే అని, జైలు జీవితాలను సైతం లెక్కచేయకుండా తూటాలకు బలైంది కమ్యూనిస్టు పార్టీలే అన్నారు. కమ్యూనిస్టులు సాయుధ పోరాటానికి ఎలాంటి సంబంధం లేని ఆర్ఎస్ఎస్, బిజెపి నేడు కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత చరిత్రను వక్రీకరించాలని చూస్తున్నారన్నారు. నేడు కుర్చీలో కూర్చొని రాజ భోగాలను అనుభవించేది ఒకరు, ఆనాడు తెలంగాణ రైతాంగ పోరాటం కోసం పోరాడింది కమ్యూనిస్టులే ప్రత్యేక తెలంగాణ కావాలని పోరాడింది కమ్యూనిస్టులే అన్నారు. ముందుగా సిపిఐ ( ఎం ) జాతీయ మాజీ కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దండు రవి, శాఖ కార్యదర్శి దండు నాగరాజు, శ్రీను, మాధగోని సైదులు, దండు శంకరయ్య, ప్రజా నాట్య మండలి జిల్లా ఉపాధ్యక్షులు దండు శంకర్, బొంగు లింగయ్య, వడ్డేపల్లి యాదయ్య, పొడిచేటి యాదగిరి, బిక్షం, నరసింహ, భారతమ్మ, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల నూతన భవన నిర్మాణంపై సమీక్ష సమావేశం..

**బిజెపి రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్..**



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హఫీజ్ పేట్ డివిజన్ మాదినగూడ ప్రభుత్వ పాఠశాలలో ఉన్నటువంటి ఇబ్బందులు, నూతన భవన నిర్మాణ పనుల గురించి విర్తుస కంపెనీ ప్రతినిధులు,జిహెచ్ఎంసి అధికారులు, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు గ్రామస్తులతో కలసి బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్ సమీక్షించడం జరిగింది.ఇందులో భాగంగా తీసుకున్న నిర్ణయాలు

1. భవన నిర్మాణం భవిష్యత్ తరాలకు అనుగుణంగా మరియు అత్యాధునిక నిర్మాణం చేపట్టడం. 2. పాఠశాల లోపల అన్ని వసతులు మరియు కంప్యూటర్ ల్యాబ్స్ నిర్మాణం చేయడం
3. పాఠశాలని 10వ తరగతి వరకు అప్గ్రేడ్ చేసే విధంగా కృషి చేయడం.
4. వరద నీళ్లు స్కూల్ లోపలకి రాకుండా నివారించే విధానం

వీటిపై నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ప్రతి ఒక్క ప్రజా ప్రతినిధులు, అధికారుల సహాయ సహకారాలను తీసుకొని త్వరలో స్కూల్ నిర్మాణ పనులను ప్రారంభించే విధంగా నిర్ణయాలు తీసుకోవడం జరిగింది అన్ని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విర్తుస కంపెనీ ప్రతినిధులు పూజ , కె.వి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, స్థానిక నాయకులు సురేష్ కురుమ , కుమార్ , యాదగిరి , శివ ముదిరాజ్ , రమేష్ , ఆశ తదితరులు పాల్గొన్నారు.

## మీసేవ అపరేటర్ల సంక్షేమమే టీఎంఓప ముఖ్య ఉద్దేశం

**రాష్ట్ర అధ్యక్షులు జీవన్ ప్రసాద్**



**మేడ్చల్, అక్షిత ప్రతినిధి :** మీసేవ ఆపరేటర్ల సమస్యలను పరిష్కరించి, వారిని ఆర్థికంగా బలోపేతం చేయడమే తెలంగాణ మీసేవ ఆపరేటర్స్ అసోసియేషన్ ప్రధాన ఉద్దేశమని రాష్ట్ర అధ్యక్షుడు జీవన్ ప్రసాద్ అన్నారు. శుక్రవారం శామీర్ పేట్ మండల పరిధిలోని ఓ హోటల్ లో రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు జీవన్ ప్రసాద్ మాట్లాడుతూ 2017లో మాత్రమే చివరిసారిగా మీసేవ కమిషన్ పెంపు జరిగిందని గుర్తు చేశారు. ప్రతిరోజు 8 నుండి 12 గంటల వరకూ శ్రమిస్తూ ఆపరేటర్లు ప్రభుత్వ సేవలను నేరుగా ప్రజలకు అందిస్తున్నారు. అయితే తిరుగుబాటు లేని పరిస్థితుల్లో అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వం ఇలాంటి సందర్భాల్లో మీసేవ కుటుంబాల సంక్షేమానికి ముందుకొచ్చి మద్దతు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్, కోశాధికారి శ్రీకాంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ అశ్విన్ గౌడ్, జగదీశ్వర్, లక్ష్మీనారాయణ, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు సాగర్ బాబు, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్, శివకుమార్, పలు జిల్లాల మీసేవ ఆపరేటర్లు పాల్గొన్నారు.